www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 347 | Rangareddy | Editor : Yela Purushotham | 6 Friday,March,2026 | Pages : 4+ | Price : 3/-

## మంత్రి పొంగులేటికి నిబంధనలు వర్తించవా

# - పట్లోళ్ల కార్తీక్ రెడ్డి-

**హిమాయత్ సాగర్ వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి చెందిన అక్రమ మైనింగ్ పై గులాబీ నేతల ఫైర్**

**కొత్వాల్ గూడ వద్ద క్వారీల్లో పర్యటించిన బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీ**

**అక్రమ మైనింగ్ పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్ తో పాటు నిప్పులు చేరిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**












రాజేంద్రనగర్, మార్చి 5 (నగరనిజం ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్ గూడ (హిమాయత్ సాగర్ పరిసర) ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొనసాగిస్తున్న అక్రమ మైనింగ్ వ్యాపారంపై బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. మంత్రికి ఒక న్యాయం... ఇతరులకు మరొక న్యాయమా అంటూ గులాబీ నేతలు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని కొత్వాల్ గూడ హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాల్లో గురువారం నాడు బీఆర్ఎస్ పార్టీ నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్ (ఎమ్మెల్సీ), పట్లోళ్ల కార్తీక్ రెడ్డి బృందం పర్యటించింది. ఈ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు పక్కన కొత్వాల్ గూడ పరిధిలో రాఘవ కన్స్ట్రక్షన్స్ పేరుతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొనసాగిస్తున్న అక్రమ మైనింగ్ వ్యాపారంపై గులాబీ నేతలు మండిపడ్డారు. జీవో 111 నిబంధన ప్రకారం హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి క్రషర్ మిషన్లను నడపొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు. అయితే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికార బలంతో హిమాయత్ సాగర్ సమీపంలో రాఘవ కన్స్ట్రక్షన్స్ పేరుతో అక్రమ మైనింగ్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నిజనిర్ధారణ కమిటీ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆరోపించారు. హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రమ మైనింగ్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సంబంధించిన రాఘవ కన్స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్ తో హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాలు పొల్యూషన్ బారిన పడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఒక న్యాయం, ఇతరులకు మరొక న్యాయమా అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతమైన కొత్వాల్ గూడ వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాఘవ కన్స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కొత్వాల్ కూడా పరిధిలో అక్రమ మైనింగ్ వ్యాపారాలపై దృష్టి సారించిన రెవెన్యూ అధికారులు ఇతరుల వ్యాపారాలకు అడ్డుకట్ట వేసినప్పటికీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సంబంధించిన రాఘవ కన్స్ట్రక్షన్స్ మైనింగ్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు దిద్యాల జయమ్మ శ్రీనివాస్ (శంషాబాద్ మాజీ ఎంపీపీ), కొలను ప్రదీప్ రెడ్డి ( పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ సభ్యుడు), కొనమొల్ల శ్రీనివాస్, మంచర్ల మోహన్ రావు (బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు), మంచర్ల మమత శ్రీనివాస్ (నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్), బైరమొని మల్లేష్ ముదిరాజ్, చిన్న గండు రాజేందర్, గుంటి చరణ్, కె. శంకర్ రెడ్డి, కె చక్రధర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, జీవీపీ సాగర్ తదితర నేతలు పాల్గొన్నారు.

## జీఎంఆర్ ఎరేనా వేదికగా సంబురంగా

# భట్టి వారి వివాహ వేడుక





**వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి సహా అతిరథ మహారథులు**

**వీఐపీల రాకతో పులకించిన జీఎంఆర్ ఎరేనా ప్రాంగణం**

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సజ్జన్నార్, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్**

**అతిథులకు దగ్గరుండి గ్రాండ్ వెల్కమ్ చెప్పిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్**

రాజేంద్రనగర్, మార్చి 5 (నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జీఎంఆర్ ఎరేనా వేదికగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు మల్లు సూర్య విక్రమ్ ఆదిత్య సాక్షి దంపతుల వివాహ వేడుక వైభవంగా జరిగింది. గురువారం ఉదయం జరిగిన ఈ వివాహ వేడుకకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తెలంగాణ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే, పాండిచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి, కేంద్ర హోంశాఖ మాజీ మంత్రి చిదంబరం, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల మాజీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి,ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ మాజీ చైర్మన్ రాజేష్ లోటియా తదితర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, సెలబ్రిటీలతో పాటు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రాచమల్ల సిద్దేశ్వర్, ఎమ్మెస్ వేణు గౌడ్, సానం శ్రీనివాస్ గౌడ్, జెల్లపల్లి నరేందర్ (రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్) తదితర నేతలు సైతం మల్లు భట్టి విక్రమార్క కుమారుడు వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

**భద్రతా చర్యలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ సజ్జన్నార్**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుక నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని జీఎంఆర్ ఎరేనా వేదిక వద్ద గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సజ్జన్నార్, శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ దగ్గరుండి భద్రతా చర్యలను పర్యవేక్షించారు.





## శ్రీ గాయత్రి క్యాటరర్స్‌లో రుచికరమైన వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్







నాగోల్/నగర నిజం: ఎల్బీనగర్ లోని శ్రీ గాయత్రి క్యాటరర్స్ నిర్వాహకులు పెండ్యాల నర్సింహా రావు ఆధ్వర్యంలో గురువారం నాడు నాగోల్ పిఎంఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ మహోత్సవంలో క్యాటరింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు పెండ్యాల నర్సింహా రావు మాట్లాడుతూ మావద్ద వివాహ శుభకార్యాలకు మరి ఇతర కార్యాలకు ఈవెంట్లకు, పార్టీలకు వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్ ఐటమ్స్ కోసం ఆర్డర్లు తీసుకుంటామని అన్నారు. గత ఐదు సంవత్సరం నుండి తాము ఈ క్యాటరింగ్ నడుపుతున్నామని 50 మంది నుండి 5000 మందికి మేము వంటలు సమకూరుస్తామని అన్నారు. మా వద్ద ఒక్కసారి ఆర్డర్ చేస్తే మళ్లీ మళ్లీ ఆర్డర్ చేస్తారని ఆ విధంగా మా రుచి ఉంటుందని పేర్కొన్నారు. కావున ఒక్కసారి మా శ్రీ గాయత్రి క్యాటరింగ్ ఫుడ్ ను ఆస్వాదించండి. మరిన్ని 9550982490 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు. ఫుడ్ చాలా రుచికరంగా ఉందని నాగోల్ పి ఎమ్ ఆర్ గార్డెన్ లో జరిగిన వివాహానికి వచ్చిన వారు క్యాటరింగ్ వాళ్లకి అభినందనలు తెలిపారు.

## అన్నదమ్ముల మధ్య గొడవ.. తమ్ముడిని హత్య చేసిన ముగ్గురికి 10 ఏళ్ల జైలు

**మాదాపూర్ మార్చి 5 (నగరనిజం ప్రతినిధి): మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు తీర్పు వెలువరించిందని సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళ్తే... మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహేంద్ర ప్రసాద్ మిశ్రా (29), ధర్మేంద్ర ప్రసాద్ మిశ్రా (45), బీరేంద్ర ప్రసాద్ మిశ్రా (37) అన్నదమ్ములు మాదాపూర్ పరిధిలోని సిద్ధిక్‌నగర్‌లో అద్దె గదిలో నివాసం ఉండేవారు. 18 నవంబర్ 2016న వీరి మధ్య జరిగిన గొడవలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రాపై ముగ్గురు నిందితులు కత్తి మరియు కిటికీ గాజు పలకతో దాడి చేశారు. ఈ దాడిలో దేవేంద్ర ప్రసాద్ మిశ్రా గొంతు వద్ద తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 701/2016గా కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయస్థానం వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. అనంతరం పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టి చార్జ్‌షీట్ దాఖలు చేశారు.ఈ కేసులో విచారణ పూర్తి చేసిన రంగారెడ్డి జిల్లా కూకట్‌పల్లి కోర్టు 6 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి. సి. పావని నిందితులు ముగ్గురినీ దోషులుగా తేల్చి, ఒక్కొక్కరికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని డీసీపీ తెలిపారు.**